


బ్యాంకు ఉద్యోగుల ధర్నా



ప్రజాశక్తి తిరుపతి టౌన్

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం సాయంత్రం నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. యు ఎఫ్ బి యు టిపి ఏరియా లోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ వద్ద నుంచి ధర్నా చేశారు. యుఎఫ్‌బియు కన్వీనర్ విజయభాస్కర్, టిబిఇసిసి ప్రధాన కార్యదర్శి ధన్వంత్‌కుమార్ మాట్లాడుతూ గతంలో సమ్మెకు సిద్ధమైనపుడు చర్చలు జరిపి 15 రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి కాలయాపన చేశారన్నారు. రెండునెలలైనా ఒక్క డిమాండ్ పరిష్కారం కాలేదన్నారు. ఈనెల 30న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. సమ్మెలో దాదాపు 9 లక్షల మంది పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు నరసింహులు, జనార్ధన్, భాస్కర్, మహేష్, పవన్, నందగోపాల్ , లక్ష్మీపతి, నిర్మలాదేవి, సుమలత్, రేష్మ శ్రీనివాసన్, కేశవరెడ్డి పాల్గొన్నారు.

ఛార్జీలు పెంచబోమని చెప్పి మాటతప్పారు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఛార్జీలు పెంచబోమని చెప్పి సిఎం జగన్మోహన్‌రెడ్డి మాట తప్పారని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందారపు మురళి అన్నారు. 200 యూనిట్లు వినియోగించే వారికి స్మార్ట్ మీటర్ భారం 14వేలు పడనుందని, అదానీ, అంబానీలకు విద్యుత్‌ను అమ్మకానికి పెట్టారని విమర్శించారు. పవర్‌లూం కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎపిఇఆర్‌సి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో వర్చువల్ విధానం ద్వారా కందారపు మురళి బెంగుళూరు (సిఐటియు జాతీయ మహాసభల ప్రాంగణం) నుంచి విచారణలో పాల్గొన్నారు. 200 యూనిట్లను వినియోగించే వినియోగదారులకు స్మార్ట్‌మీటర్లను తప్పనిసరి చేయడం అన్యాయమని విమర్శించారు. మెయింటినెన్స్ పేరిట ఒక్కో మీటర్‌కు నెలకు రూ.300 చొప్పున చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏడాదికి రూ.3,600 రూపాయలు భారం పడుతుందన్నారు. ఈ కాంట్రాక్టు మొత్తం రూ.36వేల కోట్ల కుంభకోణమని అభివర్ణించారు. ఈ ప్రతిపాదనలను

ఎపిఈఆర్‌సి బహిరంగ విచారణలో సిపిఎం



తిరస్కరించాలని కోరారు. ఈఆర్‌సికి డిస్కాములు అందించిన ప్రతిపాదనలో 13వేల కోట్ల రూపాయల లోటు చూపారని, దీన్ని ఏ విధంగా భర్తీ చేస్తారని ప్రశ్నించారు. వినియోగదారులపై భారాలు మోపేందుకే ఈ డ్రామా ఆడుతున్నారని విమర్శించారు. పవర్‌లూమ్ కార్మికులు విద్యుత్ ఛార్జీల పెంపు కారణంగా నష్టాలు భరించలేక ప్రత్యామ్నాయాలు వెదుక్కుంటున్నారన్నారు. కెపాసిటర్ల పేరుతో పవర్‌లూం కార్మికులను వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమలపై అదనపు భారం మోపవద్దని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది ట్రూఅప్ ఛార్జీల పేరుతో 2,900 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేశారని, ఇపుడు ప్రతినెలా వసూలు చేస్తున్నారన్నారు. విద్యుత్ రంగంలో కార్పొరేట్ అవినీతి పెరిగిపోయిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 200 యూనిట్లు, 32 అత్యంత వెనుకబడిన కులాలకు ఉన్న 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలను కొనసాగించాలని, దీని అమలు లోపభూయిష్టంగా ఉందని ఆరోపించారు. తిరుపతి నగరంలోని సీతమ్మ నగర్, హథీరాంజి మఠం భూములలో నివాసముంటున్న పేదలకు మూడు నెలల సెక్యూరిటీ డిపాజిట్ కింద అన్ని ఇళ్లకు మీటర్లు అందించాలని జస్టిస్ నాగార్జున రెడ్డికి సూచించారు. డిస్కాములు ప్రతిపాదించిన వినియోగదారీ వ్యతిరేక ప్రతిపాదనలను ఈఆర్సీ తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు.

చిరుధాన్యాల పంటలను ప్రోత్సహించాలి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామని, వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల పంటలను ఎక్కువగా ప్రోత్సహించాలని సత్యవేడు ఎంఎల్ఎ కోనేటి ఆదిమూలం, డిఆర్ఒ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ధాన్యం కొనుగోలు, రైతు భరోసా కేంద్రాల పనితీరు, రైతులకు వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు, రాయితీపై ఫెర్టిలైజర్స్‌ను, రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువుల పంపిణీ, ధాన్యం సేకరణ, ప్రకృతి వ్యవసాయం, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు సబ్సిడీపై సరఫరా అంశాలపై చర్చ జరిగింది. కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలోరైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. డిఆర్ఒ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి గ్రామ పరిధిలో రైతులకు అందుబాటులో అత్యంత దగ్గరగా తీసుకునే వ్యవస్థ ఏదైనా ఉందంటే అది రైతు భరోసా కేంద్రమన్నారు. వరికి ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల పంటలను ప్రోత్సహించేలా



చూడాలన్నారు. ఇన్‌ఛార్జి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ జిల్లాలో రబీ సీజన్ ప్రారంభమయ్యిందని, దాదాపు లక్ష ఎకరాలలో వరి సాగు చేశారన్నారు. మాండూస్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులకు 80 శాతం రాయితీపై విత్తనాలను పంపిణీ చేసేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. పిఎం కిసాన్ 13వ విడతలో భాగంగా ప్రతిరైతూ తన భూమి ఆధార్‌తో లింక్ చేసుకోవాలన్నారు. ఈకెవైసి ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి హెచ్ఒ సునీల్, పశు సంవర్ధక శాఖ అధికారి రవికుమార్, సిరికల్చర్ అధికారి గీతారాణి, రీజినల్ అగ్రికల్చర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ హారతి పాల్గొన్నారు.

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌పై దాడి అమానుషం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

మహిళాసంఘాల నిరసన



దేశ రాజధాని ఢిల్లీలో ఏకంగా మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌పైనే దాడి జరగడాన్ని ఖండిస్తూ తిరుపతి అంబేద్కర్ విగ్రహం వద్ద ఐద్వా, మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలిపారు. ఐద్వా జిల్లా అధ్యక్షులు మాసుపల్లి జయంతి, మహిళా సమాఖ్య నాయకురాలు మంజుల మాట్లాడుతూ ఢిల్లీలో మహిళల భద్రతా చర్యలను పరిశీలించడానికి వెళ్లిన మహిళా కమిషన్ ఛైర్‌పన్సన్‌పై దాడి జరగడం హేయమైన చర్యన్నారు. ఛైర్‌పర్సన్‌కే రక్షణ లేకపోతే సాధారణ మహిళల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ సంఘటనతోనైనా మహిళలపై దాడులు ఏవిధంగా జరుగుతున్నాయో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అమ్మాజీ, అమ్ములు, రమాదేవి, పుష్ప, ప్రమీల పాల్గొన్నారు.

త్వరలోనే శ్రీసిటీలో స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీ : ఎమ్‌డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

పరిశ్రమల స్థాపనకు తిరుపతి జిల్లా అనుకూలమని, పరిశ్రమలకు అన్ని విధాలా సహకారం అందిస్తామని కలెక్టర్ కె వెంకట రమణ రెడ్డి పారిశ్రామిక వేత్తలతో అన్నారు. శుక్రవారం ఉదయం శ్రీసిటీ లోని సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల యాజమాన్యాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు ఏర్పాటుకు జిల్లాలో ఎంతో అనుకూల వాతావరణం ఉందని, పుష్కలమైన వనరులు, రైల్వే, విమాన, రోడ్డు మార్గాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమలను ప్రోత్సహించే దిశలో సింగిల్ డెస్క్ పారిశ్రామిక విధానంలో అనుమతులు ఇవ్వడం, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వలన పరిశ్రమల స్థాపనకు కావలసిన అన్ని అనుమతులు సులభతరం అయ్యాయని అన్నారు. శ్రీసిటీలో ఉన్న పరిశ్రమలకు, జిల్లాలోని ఇతర ప్రాంతాల పరిశ్రమలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని జిల్లా స్థాయిలో పరిష్కారానికి వీలైతే సత్వరమే చర్యలు చేపడతామన్నారు. శ్రీసిటీ పరిధిలో పి.ఎఫ్ కార్యాలయం, ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు, రహదారుల విస్తరణ, మరమ్మత్తులపై, వీధి దీపాల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. శ్రీసిటీ ఎం.డి రవి సన్నారెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీ లో ఒక స్కిల్ డెవలప్మెంట్ కాలేజీ తొందర్లోనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓ కిరణ్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సూహాన సోనీ, సి పి ఓ అశోక్ కుమార్, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ రామకష్ణ, కాలుష్య నియంత్రణ మండలి ఈ ఈ నాగేశ్వర్ రావు, ఎఈ మదన మోహన్ పాల్గొన్నారు.



రాజ్యాంగ రక్షణలో సైనికులవుదాం

ప్రజాశక్తి - బాలాయపల్లి/గూడూరు

రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు భారతదేశంలో పుట్టిన ప్రతిపౌరుడూ సైనికులుగా ఉండి రక్షించుకునేందుకు సిద్ధంగా ఉండాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వందవాసి నాగరాజు అన్నారు. శుక్రవారం గూడూరు మిలటరీ గ్రౌండ్‌లో 'సంఘం శరణం గచ్ఛామి' నృత్యప్రదర్శన హైదరాబాద్‌కు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ కెవిపి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వి.నాగరాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగ ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తామన్నారు. 1947, ఆగస్టు 15న మన ఇండియాకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న ఇండియాలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేలా, సర్వసత్తాక సార్వభౌమాధికారాన్ని దక్కించుకునేందుకు వీలుగా రాజ్యాంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై ఉందన్నారు. తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారని, పీడిత ప్రజల ఆశయాలకు ప్రతిబింబంగా రాజ్యాంగాన్ని లిఖించారన్నారు. 1940, నవంబర్ 26న

'సంఘం..శరణం...గచ్ఛామి' ప్రదర్శనలో వి.నాగరాజు



రాజ్యాంగాన్ని ఆమోదించారన్నారు. 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు. దేశ పౌరులందరికీ రక్షణగా ఉందన్నారు. 'మీ బానిసత్వాన్ని మీరే పోగొట్టుకోవాలని' రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చెప్పారని గుర్తు చేశారు. ఎంత ఎక్కువ కాలం బతికామన్నది కాదని, ఎంత గొప్పగా జీవించామన్నది ముఖ్యమన్నారు. రిటైర్ ఉపాధ్యాయుడు శివకుమార్ మాట్లాడుతూ కెవిపిఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటం లేకపోవడంతో ఆయన చిత్రపటాన్ని బహూకరించానన్నారు. అంబేద్కర్ బిడ్డలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గూడూరు పట్టణ కార్యదర్శి అడపా ప్రసాద్, కెవిపిఎస్ చిల్లకూరు మండల నాయకులు ఎస్.ముత్యాలయ్య, శ్రీనివాసులు, జోగి శివకుమార్, పామంజి మణి, బిల్లుపాటి గోపి, ఆర్.శ్రీనివాసులు, బివి రమణయ్య పాల్గొన్నారు.


'హృదయం' ... పదిలం..!

ప్రజాశక్తి - తిరుపతి సిటి

విశాఖకు చెందిన సన్యాసమ్మ బ్రెయిన్ 'డెడ్' అయినా, 'గుండె' పదిలంగా ఉంది.. సంక్రాంతి పండుగకు జాలీగా భర్తతో కలిసి బండిపై వెళుతుండగా ప్రమాదవశాత్తు కిందపడి సన్యాసమ్మ బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు ప్రకటించారు. దీంతో కుటుంబీకులు ఆమె అవయవాలను దానం చేసేందుకు పెద్ద'మనస్సు' చేసుకున్నారు. 13 ఏళ్ల బాలునికి సన్యాసమ్మ గుండెను అమర్చేందుకు అంగీకరించారు. దీంతో సన్యాసమ్మ మరణించినా, ఆమె గుండె పది కాలాల పాటు బాలుని 'హృదయం'లో సజీవంగా ఉండదనుంది. తిరుపతి విమానాశ్రయం నుంచి ప్రత్యేక గ్రీన్‌ఛానల్ కారిడార్ రూట్ ఏర్పాటు చేసి 25 కిలోమీటర్ల దూరం 22 నిమిషాల్లో వచ్చేలా అందరూ సహకరించారు. ఎస్‌పి పరమేశ్వరరెడ్డి ఆదేశాలలో పోలీసులు సహాయ చర్యలు చేపట్టి ఎలాంటి ఆటంకం లేకుండా గట్టి చర్యలు తీసుకున్నారు. శ్రీ పద్మావతి చిల్డ్రన్స్ ఆస్పత్రి అరుదైన హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ చేసి ఇప్పటివరకూ వెయ్యి మంది చిన్నారులకు పునర్జాన్మ ప్రసాదించింది. అన్నమయ్య జిల్లా చిట్వేలుకు చెందిన నరసయ్య, రాధమ్మల కుమారుడు విశ్వేశ్వరయ్య(15)ఏళ్లకు సన్యాసమ్మ గుండెను అమర్చి వైద్యులు ప్రాణం పోశారు.

సన్యాసమ్మ కుటుంబీకుల పెద్ద 'మనసు'
13ఏళ్ల బాలునికి అమర్చిన 'శ్రీ పద్మావతి' ఆస్పత్రి
అరుదైన ఆపరేషన్‌కు అందరి సహకారం





కానిస్టేబుల్ పరీక్షకు 31,588 మంది అభ్యర్థులు : ఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి సిటి



తిరుపతి జిల్లాలో ఈనెల 22 వ తేదీ ఆదివారం జరగనున్న కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక వ్రాత పరీక్షల నేపథ్యంలో తీసుకున్న భద్రతా చర్యలు నియమ నిబంధనల పై తన కార్యాలయంలో ఎస్‌పి పరమేశ్వర్ రెడ్డి విలేకరులకు వివరించారు. తిరుపతి నగరం నందు 37 పరీక్షా కేంద్రాలలో 20,602 మంది, పుత్తూరు నందు 13 పరీక్షా కేంద్రాలలో 6,444 మంది, గూడూరు నందు 7 పరీక్షా కేంద్రాలలో 4,542 మంది అభ్యర్థులు జిల్లా వ్యాప్తంగా మొత్తం 57 పరీక్షా కేంద్రాలు తిరుపతి జిల్లాకు చెందిన మొత్తం 31,588 వేల మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. తిరుపతి, పుత్తూరు, గూడూరు నందు గల స్ట్రాంగు రూంలు పరీక్షా కేంద్రాల వద్ద సుమారు 700 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తుతో పాటు సిసి కెమెరాలను ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. సోషల్ మీడియాలో గాని, ఎవరైనా డబ్బులు కడితే కానిస్టేబుల్ ఉద్యోగం ఇప్పిస్తామని మోసగాళ్లు నమ్మబలికితే నమ్మొద్దని హితవు పలికారు. తిరుపతి ఇన్‌ఛార్జిగా అదనపు ఎస్పీ కులశేఖర్, గూడూరు ఇన్‌ఛార్జిగా సెబ్ జాయింట్ డైరెక్టర్ రాజేంద్ర, పుత్తూరు ఇన్‌ఛార్జిగా అడిషినల్ ఎస్‌పి విమలకుమారి పటిష్ట చర్యలు తీసుకుంటున్నారన్నారు.

ఈనెల 19-26 తేదీల్లో... ఫ్లిప్ కార్ట్ హోల్‌సేల్లో రిపబ్లిక్‌డే స్పెషల్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్


దేశంలో స్వదేశీ ఫ్లిప్ కార్ట్ గ్రూపు ఫ్లిప్ కార్ట్ హెూల్‌సేల్ డిజిటల్ బీ2బీ మార్కెట్ ప్లేస్, సభ్యుల కోసం రిపబ్లిక్ డే స్పెషల్ ప్రారంభించామని ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ బిజినెస్ హెడ్ కోటేశ్వర్ ఎల్ఎన్ తెలిపారు. 'మునాఫి కి పారదే' అనే థీమ్‌తో ఆఫర్ వ్యవధిలో విస్తతమైన ఉత్పత్తుల ఎంపికపై మునుపెన్నడూ చూడని డీల్‌తో లాభాలు, పొదుపులను పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ ఈవెంట్ జనవరి 19 నుంచి 26వ తేదీ వరకు ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్ ఫిజికల్ స్టోర్‌లు, ఆన్‌లైన్ ఛానెల్‌లలో ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుందని తెలిపారు. అధిక లాభాలు, మరింత పొదుపులను అందించడంపై దష్టి సారించి ఈ జాతీయ మెగా ఈవెంట్ వివిధ ఆకర్షణీయమైన ఆఫర్‌లు డీల్‌లతో నిర్వహించనున్నామన్నారు. ఇందులో '74 రిపబ్లిక్ డీల్స్', 'బ్రాండ్ బిల్ బస్టర్స్' మరిన్నింటిని వాక్-ఇన్ ఆన్‌లైన్ సభ్యుల కోసం ప్రత్యేకంగా రూపొందించామని తెలిపారు. 74వ గణతంత్ర దినోత్సవం కోసం సన్నద్ధమవుతున్నందున, మా సభ్యుల కోసం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు

భూకబ్జాదారుల ఆగడాలను అరికట్టండి : సిపిఐ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతిలో రోజురోజుకు పెరిగిపోతున్న భూకబ్జాదారుల ఆగడాలను అరికట్టకపోతే శాంతి భద్రతల సమస్య తీవ్రమవుతుందని, తక్షణమే పోలీసులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక అలిపిరి పోలీస్ స్టేషన్ వద్ద భూకబ్జాదారుల ఆగడాలను అరికట్టాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

ఈ సందర్భంగా పి. మురళి మాట్లాడుతూ తిరుపతి మహానగరం రోజురోజుకు విస్తరిస్తోందని,తిరుపతి అర్బన్ రూరల్ ప్రాంతాల్లో కోట్లాది రూపాయలు విలువైన భూముల ఉన్నాయని, ఈ భూములపై కన్నేసిన అధికార పార్టీ అండచూసుకొని కొంతమంది కబ్జారాయుళ్లు అమాయక ప్రజల సొంత స్థలాలపై కన్నేసి వాటిని కబ్జా చేసే ప్రయత్నంలో వివిధ రకాల దౌర్జన్యాలకు భయభ్రాంతులకు గురి చేస్తున్న విషయం పోలీసులకు తెలిసిన చూసి



చూడనట్టు వ్యవహరించడం సరైంది కాదన్నారు. మంగళం లోని కరకంబాడి మెయిన్ రోడ్డు ఆనుకుని ఉన్న సర్వే నంబర్ 8/1బిలో పద్మాకర్ కు చెందిన 103 అంకణాల స్థలంలో ఇల్లు నిర్మించుకొని ఉంటున్నాడని, అయితే ఆ భూమిపై కన్నేసిన ఆ ప్రాంతంలో ఉన్న భూకబ్జా రాయుళ్లు జనవరి 16వ తేదీ రాత్రి ఆయన వేసినటువంటి రేకులు, పైపులు కటింగ్ ప్లేయర్ తో కట్ చేసి తీసుకెళ్ళిపోవడం అత్యంత దారుణం అన్నారు. తక్షణమే భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఇంటికి ఐదులక్షలివ్వాలని పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి సిటి : జగన్ గృహ నిర్మాణాలకు ముఖ్యమంత్రి ఇస్తున్న లక్షా 80వేలు ఏమాత్రం సరిపోదని, ఐదు లక్షలు ఇచ్చి చరిత్రలో నిలిచిపోవాలని, లేకుంటే ప్రజలు గుణపాఠం చెబుతారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామానాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి అన్నారు. బైరాగిపట్టెడలోని సిపిఐ కార్యాలయంలో ఫిబ్రవరి 6వ తేదీన చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని పోస్టర్‌ను రిలీజ్ చేశారు. రాధాక్రిష్ణ, చిన్నం పెంచలయ్య, కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

'మత్తు'లో వైద్యులు 'చిత్తు'..?




ప్రజాశక్తి- తొట్టంబేడు

'మందేస్తూ.. చిందెయ్ రా... చిందేస్తూ మందెయ్ రా'... పాత తరం పాట అచ్చు మన తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు సరిపోతుందేమో. తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్ల తీరు 'మందు బాబులం మేము- మందు బాబులం' అంటూ విధులు నిర్వహిస్తున్నారు. స్థానికులు చెప్పిన వివరాల మేరకు...

గ్రామాల్లో వైద్య సేవలు మెరుగు పరచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో తొట్టంబేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడా ఏర్పడింది. ఇక్కడ విధులు నిర్వహించడానికి వైద్యాధికారి డాక్టర్ రమేష్ ను నియమించారు. గత నెల 20వ తేదీన తిరుపతికి చెందిన వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌ను కొత్తగా ఇక్కడ నియమించారు. అయితే వీరు రోజువారి వృత్తిలో భాగంగా గ్రామాల్లో ఫ్యామిలీ ఫిజిషియన్


తొట్టంబేడు వైద్యాధికారుల తీరు

వైద్య సేవలు అందించడానికి వెళ్తున్నామని, పూర్తి కాగానే ఇద్దరు కలిసి మద్యం సేవించడం తిరిగి సాయంత్రం విధులకు హాజరై ఇంటికి వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. శుక్రవారం మండలంలోని పొయ్యి, గాబచేను, కల్లిపూడి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐరన్ మాత్రలు లేవని ఫిర్యాదులు రావడంతో అక్కడికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. తిరిగి గంట వ్యవధిలోనే పట్టణానికి చేరుకొని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి సమీపంలో ఉన్న ఓ మద్యం దుకాణం వద్ద మద్యం బాటిల్ కొనుగోలు చేసుకుని ఇతర సామాగ్రి తో పాటు భరద్వాజ తీర్థం మార్గంలో ఉన్న కైలాస సాధనకు సుదూర ప్రాంతంలోని అటవీ మార్గంలో ఇద్దరు తీరిగ్గా కూర్చుని మద్యం సేవించడం కనిపించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రమేష్ ప్రకాశం జిల్లా ఒంగోలు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక కొత్తగా వచ్చిన డాక్టర్ ప్రవీణ్ గత నెల 20వ తేదీన ఇక్కడ తొలి పోస్టింగ్ కు తొట్టంబేడుకు ఇచ్చారు. శుక్రవారం ఇద్దరూ ఒకే ద్విచక్ర వాహనంపై మద్యం బాటిల్ ఇతర సామాగ్రి కొనుగోలు చేసుకుని ఎవరు లేని అటవీ ప్రాంతానికి చేరుకొని మద్యం సేవించడం కనిపించింది. మధ్యాహ్నం నాలుగు గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు వైద్యులు హాజరు కాలేదు. దీంతో ఇక్కడ సిబ్బందిని విచారించగా ఇద్దరు వైద్యులు భోజనానికి వెళ్లారని చెప్పడం గమనార్హం. విషయం గ్రామీణ ప్రాంతాల్లో రోగులకు మెరుగైన సేవలందించాల్సిన వైద్యులు ఇలా మద్యం సేవించి


,విధి నిర్వహణ సమయంలో వైద్యుల తీరు

విధులకు హాజరవ్వడం ఎంతవరకు సమంజసం అని పలువురు విమర్శిస్తున్నారు. ఈ తతంగమంతా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి తెలిసిన మనకెందుకులే అంటూ వారు చూసి చూడనట్లు వెళ్తున్నారు. వైద్యాధికారి డాక్టర్ రమేష్ పై గతంలో ఆశ్రమంలో పనిచేస్తున్నప్పుడు ఓ మహిళ సూపర్వైజర్ను వేధింపులకు గురి చేసినట్లు ఆమె ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు అందించింది. అయితే దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. రోగులకు సేవలు అందించాల్సిన వైద్యులు ఇలా మందు పార్టీలు చేసుకోవడం ఎంతవరకు సమంజసమో ఉన్నతాధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అయితే వీరిద్దరిపై జిల్లా కలెక్టర్, వైద్య శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తిరుమలలో డ్రోన్ కెమెరాల కలకలం



ప్రజాశక్తి- తిరుమల: సోషల్ మీడియాలో శ్రీవారి ఆలయం డ్రోన్ షాట్స్ ఇన్‌స్టాగ్రామ్ గ్రామ్‌లో ఐకాన్ అనే అకౌంట్ నుంచి అప్‌లోడ్ అయిన వీడియో వైరల్ అవుతోంది. శ్రీవారి ఆలయంపై డ్రోన్ కెమెరాలు ఎగరవేసినా.. విజిలెన్స్ యంత్రాంగం గుర్తించలేదని ఆరోపిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా నడపాలి



ప్రజాశక్తి-గూడూరు: వాహనాలు నడిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉంటూ నడపాలని గూడూరు ఆర్డీవో రవీంద్రనాథ్ సూచించారు. శుక్రవారం గూడూరు పట్టణ పరిధిలోని ఆర్డీవో కార్యాలయంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా డ్రైవర్లకు పలు సూచనలు, సలహాలు అందించారు. ఆర్డీవో రవీంద్రనాథ్ మాట్లాడుతూ డ్రైవర్లు ప్యాసింజర్లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో ఎంవీఐ లాజర్, సునీల్‌రెడ్డి, గూడూరు రూరల్ సీఐ దశరథ రామారావు, ఆర్టీసీ డీఎం తదితరులు పాల్గొన్నారు.

జీవనోపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యం



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి రూరల్: జీవనోపాధి కల్పించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోతి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలో శుక్రవారం వైయస్సార్ క్రాంతి పథం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ మహిళలు సంఘాల ద్వారా తీసుకునే రుణాలతో జీవనోపాధులు కల్పించుకొని అభివద్ధి చెందాలని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న అనేక రకాల పథకాల ద్వారా మహిళలు అభివద్ధి పథంలో నడవాలన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి జీవనజ్యోతి, బీమా యోజన ఇన్సూరెన్స్‌లు సంఘంలో ఉన్న మహిళలకు వారికి ఏ బ్యాంకులో ఖాతా ఉందో తెలుసుకొని ఆ బ్యాంకులో ఇన్సూరెన్స్‌లు నమోదు చేయించాలని అధికారులకు తెలిపారు. అలాగే సంఘంలో ఉన్న మహిళలు తీసుకున్న రుణాలు పూర్తిచేసిన మహిళలకు వెంటనే రుణాలు వచ్చే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం ఏపీఎం మునెయ్య, తొట్టంబేడు, కేవీబీపురం, బుచ్చినాయుడుకండ్రిగ, వరదయ్యపాలెం, సత్యవేడు, పిచ్చాటూరు, నాగలాపురం మండలాలకు సంబంధించిన ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

బీఎన్ కండ్రిగలో వసతి గృహం తనిఖీ




ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక బాలుర వసతి గహాన్ని జిల్లా వెనుకబడిన తరగతులు సంక్షేమ అధికారి భాస్కర్‌రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. వసతి గహంలో పనిచేస్తున్న సిబ్బందికి సకాలంలో జీతాలు ఇస్తున్నారా.. లేదా అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులను అడిగి అందిస్తున్న వసతులపై ఆరా తీశారు. పదో తరగతి పరీక్షలకు బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్, సిబ్బంది హైమావతి, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీయూ పరిశోధకుడు డాక్టరల్ రీసెర్చర్‌గా ఎంపిక



ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని జియాలజీ విభాగంలో కొఠారి పోస్ట్ డాక్టరల్ ఫెలోగా డాక్టర్ యు. సురేష్ పర్యవేక్షణలో పరిశోధన చేస్తున్న డాక్టర్ జి శ్రీనివాసులును కొరియాలోని ఇన్హా యూనివర్సిటీ ఓషనోగ్రఫీ డిపార్ట్మెంట్లో పోస్ట్ డాక్టరల్ రీసెర్చర్‌గా ఎంపిక చేసింది. సంవత్సరానికి రూ.30 లక్షలు వేతనం పరిశోధకుడు పొందేలా మార్గదర్శక ఉత్తర్వులు జారీచేసింది. ఎస్వీయూకు చెందిన పరిశోధకుడు కొరియా విశ్వవిద్యాలయంలో పీడీఎఫ్ సాధించడంపై విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య కే రాజారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. పరిశోధకుడు జి. శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని మరింత మంది విదేశీ విశ్వవిద్యాలయాల్లో ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జియాలజీ శాఖ అధ్యక్షులు డాక్టర్ టి. మధు, పర్యవేక్షకులు డాక్టర్ టి. సురేష్ పాల్గొన్నారు.

ఎంజీఎం పాఠశాలలో అష్టావధానం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని బైరాగిపట్టెడ మహాత్మా గాంధీ నగరపాలక ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా ఉద్యమ సమితి, తిరుపతి బాలోత్సవం వారు సంయుక్తంగా నిర్వహించిన అష్టావధాన కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎద్దల హేమాద్రి బాబు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో శతావధాని ఆముదాల మురళి మాట్లాడుతూ తెలుగు పద్యం, తెలుగు వారి ఆస్తి అని అవధానాన్ని విద్యార్థులకు పరిచయం చేయడంతో తెలుగు సంస్కృతి పరిరక్షణ, మాతభాష వ్యాప్తికి వీలవుతుందన్నారు. కార్పొరేటర్ తూకివాకం షాలిని మహేష్ రెడ్డి, నాగరాజు, సమన్వయకర్త దామోదరం, లక్ష్మీనారాయణ, శేషు కుమార్, నారాయణ, రామచంద్రారెడ్డి, హేమంత్ కుమార్, భరత్‌శర్మ, అంకమ నాయుడు, ఉపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి, రవికుమార్, మురుగన్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి కమిషనర్‌గా హరికృష్ణకు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి తిరుపతి టౌన్ : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా తుడా వీసి హరికృష్ణ అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేషన్ కమిషనర్‌గా వున్న అనుపమ అంజలి వ్యక్తిగత సెలవుపై వెళ్లడంతో ఫిబ్రవరి 4వ తేది వరకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా తుడా విసిగా వున్న హరికష్ణకు పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శుక్రవారం హరికష్ణ కమిషనర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మ, మేనేజర్ చిట్టిబాబు పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలే ప్రభుత్వ ఆశయం





ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ ఆశయమని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. పుత్తూరు రూరల్ మండలం పరమేశ్వరమంగళం సచివాలయం పరిధిలోని గ్రామాలలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. గడప గడపకు మహిళలు, యువత, ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ మరోసారి ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. గడప గడపలో ప్రజల నుంచి ఎదురైన సమస్యలకు వారి సమక్షంలోనే పరిష్కారం చేస్తూ దీర్ఘకాలిక సమస్యలను గడువుతో పరిష్కారం చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. వైసీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. గడపగడపకు కార్యక్రమంలో పుత్తూరు మండల ఎంపీపీ మునివేలమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, ఎంపీటీసీ శ్రీజ బాలాజీ, సర్పంచ్ మల్లిక, నాయకులు హరీష్, బుజ్జి, నరసింహులు, రాజా తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి-దొరవారిసత్రం : గడప గడపకూ అభివృద్ధే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం పనిచేస్తోంది.. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న నీరాజనాలే ఇందుకు ఉదాహరణంగా నిలుస్తోందని.. జగనన్న పాలనలో గ్రామాల్లో అభివద్ధి జరుగుతోందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. ఆయన శుక్రవారం దొరవారిసత్రం మండల పరిధిలోని ఉచ్చూరు గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి తెలియజేస్తూ.. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందుతున్నాయా.. లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ ఆయనకు కర్పూర హారతులు పట్టారు. పేద ప్రజలు అభివృద్ధి చెందాలంటే జగనన్న పాలన ఉండాలంటూ ఎమ్మెల్యే ప్రజలకు తెలియజేశారు. సూళ్లూరుపేట చెంగాలమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, వైసీపీ మండల నాయకులు, మండలశాఖ అధికారులు, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో నేరగాళ్లపై గట్టి నిఘా



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లాలో నేరాలు జరగకుండా ఉక్కుపాదం మోపాలని, నేరగాళ్లపై గట్టి నిఘా పెట్టాలని ఎస్పీ పరమేశ్వరరెడ్డి పోలీసు అధికారులకు సూచించారు. గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక దష్టి సారించి యువత భవిష్యత్తు చిత్తుకాకుండా చూడాలని ఆదేశించారు. స్థానిక ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం తిరుపతి జిల్లా నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు. గంజాయి రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి ఎండీపీఎస్ కేసులు నమోదయ్యేలా డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షించాలని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపి నేర నియంత్రణ కోసం పోలీస్ అధికారులు సమిష్టిగా కృషి చేయాలన్నారు. విలేజ్ పోలీసు ఆఫీసర్(వీపీవో) వ్యవస్థను ప్రతిఒక్క పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏర్పాటు చేసి సరిగ్గా అమలయ్యేలా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించాలని, నెలకోసారి స్టేషన్ అధికారి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుంటే క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న మిస్సింగ్ కేసుల విషయంలో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేసి సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. దొంగతనాలను అరికట్టేందుకు హైవే రహదారులపై వాహనాల తనిఖీలు చేస్తూ ప్రత్యేక చొరవ చూపాలని, అలాగే అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని పాపిలాన్ పరికరం ద్వారా వారి వేలిముద్రలను తనిఖీ చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన దిశా యాప్ పై మహిళలకు అవగాహన కల్పించి యాప్‌ను వినియోగించేలా చూడాలని ఆదేశించారు. రాబోయే శ్రీకాళహస్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట భద్రత కల్పించాలని, బాల్యవివాహాలు జరగకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అడిషనల్ ఎస్పీలు వెంకటరావు, కులశేఖర్ శాంతి, విమల కుమారి, జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్లు దారుణం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: వైసీపీ పాలనలో గ్రామీణ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని.. రాకపోకలు సాగించేందుకు ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని నగరి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గాలి భానుప్రకాష్ అన్నారు. తన తండ్రి గాలి ముద్దుకష్ణమనాయుడు టీడీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేయించిన గ్రామీణ రోడ్లను సైతం నిర్మించుకోలేని అసమర్ధ వైసీపీ ప్రభుత్వం ఉండటం నగరి నియోజకవర్గ ప్రజల ఖర్మ అని విమర్శించారు. శుక్రవారం నింద్ర మండలం అత్తూరు పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు. తెలుసుకున్నారు. గ్రామాలకు టీడీపీ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి టెండర్లు పిలిచిన రోడ్లను పూర్తి చేయలేని అసమర్ధ ఎమ్మెల్యే నగరిలోనే ఉన్నారని వాపోయారు. గ్రామాలకు రోడ్లు లేవని.. గ్రామాలలో పారిశుధ్యం అధ్వానంగా ఉన్నా పట్టించుకునేవారు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ వేద వర్సిటీలో ముగిసిన ఆగమ సదస్సు



ప్రజాశక్తి-క్యాంపస్ : టిటిడి ఆధ్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో ఆగమాలలో బాలాలయ ప్రక్రియ అనే అంశంపై రెండు రోజులపాటు జరిగిన జాతీయ ఆగమ సదస్సు శుక్రవారం ముగిసింది. ఉదయం జరిగిన బాలాలయే అర్చన విచారః అంశానికి టిటిడి వైఖానస ఆగమ సలహాదారులు వేదాంతం గోపాలకష్ణమాచార్యులు అధ్యక్షత వహించారు. ఇందులో ముగ్గురు పత్ర సమర్పణ చేశారు. బాలాలయే ఉత్సవ విచారః అనే అంశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగమ సలహా మండలి ఛైర్మన్ వేదాంతం సత్య శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ఇందులో ముగ్గురు పత్రసమర్పకులు పత్రమర్పణ చేశారు. ఆగమ సదనంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆచార్య అగ్నిహోత్రం శ్రీనివాసాచార్యులు స్మారక గ్రంథాలయాన్ని ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి, శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల దీక్షితులు ప్రారంభించారు. ముఖ్య అతిథిగా వేణుగోపాల దీక్షితులు హాజరయ్యారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు సదస్సు నివేదికను, చర్చించిన విషయాలను తెలిపారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ప్రముఖ వైఖానస ఆగమ పండితులు పి.వరదన్, చెన్నైకి చెందిన ప్రముఖ పాంచరాత్రాగమ పండితులు టి.శ్రీనివాసన్, హైదరాబాదుకు చెందిన ప్రముఖ శైవ ఆగమ పండితులు పి.గణపతి శర్మకు ఆగమ కల్పద్రుమ అవార్డులను బహూకరించారు. కార్యక్రమంలో సంచాలకులు రామకష్ణ, డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ నీలకంఠం, డాక్టర్ భరత్ శేఖరాచార్యులు, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్వీబీసీ ట్రస్టుకు రూ.12 లక్షల విరాళం

ప్రజాశక్తి - తిరుమల: శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ట్రస్టుకు శుక్రవారం రూ.12 లక్షలు విరాళంగా అందింది. తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గహంలో టిటిడి ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డికి దాతలు విరాళం డిడిలను అందజేశారు. హైదరాబాదుకు చెందిన ఈవీఎస్ఆర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తరఫున వారి ప్రతినిధి తిరుపతికి చెందిన రాఘవేంద్ర 10,00,116 రూపాయలు విరాళం అందించారు. అదేవిధంగా బెంగళూరుకు చెందిన కెసి.రెడ్డి, సరోజమ్మ వెల్ఫేర్ ఫౌండేషన్ తరఫున ఎస్వీబీసీ బోర్డు సభ్యురాలు శ్రీమతి వసంత కవిత రూ.2 లక్షలు విరాళంగా అందించారు.

నాణ్యతలో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి- కార్వేటినగరం: నీటినాణ్యతలో నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.ఈశ్వర్‌రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డీజీ శంకభత్ర భాగ్చి వారి ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని కేఆర్ మినరల్ వాటర్ ప్లాంట్, అలాగే ఆర్వో ప్లాంట్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని ఆదేశించారు.

సబ్‌ప్లాన్ నిధులు మరో పదేళ్లు పొడిగించాలి



ప్రజాశక్తి-పాకాల: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ పరిధిలో నిర్వహిస్తున్న సబ్ ప్లాన్ నిధులు మరో 10 సంవత్సరాలు పొడిగించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రావు అన్నారు. స్థానిక కేవీపీఎస్ కార్యాలయంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు కేటాయిస్తున్న నిధులను పక్కదారి మళ్లించడం సరికాదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దళితుల సంక్షేమానికి కేటాయించాలన్నారు. కార్యక్రమంలో బీటీఏ రాష్ట్ర సలహాదారు గుండ్లపల్లి ఆంజనేయులు, ఏపీఎస్ మండల నాయకులు నరేంద్ర, గోవిందు, మోహన్, చలపతి, సురేంద్ర, వెంకటేష్, మురళీ, ప్రసన్న పాల్గొన్నారు.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-దొరవారిసత్రం: పాలెంపాడు గ్రామంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ చైతన్య రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు, మాత్రలు పంపిణీ చేశారు. ఆరోగ్య రక్షణపై పలు సూచనలు, సలహాలు అందించారు. 104 సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ పద్మావతి, ఏఎన్ఎం డోరతి, శ్రావణి, ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఆరోగ్య కార్యకర్త సుధాకర్, ఆశా కార్యకర్తలు మంజుల, వీరమ్మ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

రహదారి నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-తొట్టంబేడు: ప్రతిఒక్కరూ రహదారి నియమాలు పాటించాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక కళాశాలలో శుక్రవారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల భాగంగా మెగా సంస్థ, నేషనల్ హైవే అధికారులు సంయుక్తంగా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఎన్జీవోల భాగస్వామ్యం అవసరం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్ / సూళ్లూరుపేట: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్జీవోలు విస్తృత ప్రచారం చేయాలని తిరుపతి రవాణా శాఖ అధికారులు కుసుమ, శ్రీనివాసరావు అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లకు, విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కోసం తయారు చేసిన ప్రచార సామాగ్రిని తమ కార్యాలయంలో ప్రారంభించారు. రోడ్డు సేఫ్టీ ఎన్జీవో తిరుపతి జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా 'స్వచ్ఛతా పక్వడా' నినాదంతో రోడ్డు భద్రతా వారోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఏడాదిలో లక్షా 50వేల మంది చనిపోతున్నారని తెలిపారు. రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ద్వారానే ప్రమాదాలను నివారించగలమన్నారు. ఈ కార్యక్రమంలో జగన్నాధం, రాజురాయల్, బాసికర్ల రఘు, రామారావు పాల్గొన్నారు. సూళ్లూరుపేట పట్టణంలో రవాణా శాఖా అధికారి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రవాణా శాఖ వారి జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ నెల 18 వ తేదీ నుండి ప్రారంభమైన వారోత్సవాలు 24 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. గోకుల కష్ణ కాలేజీ విద్యార్థుల సహకారంతో ప్రధాన రహదారుల కూడళ్లలో ఆటో డ్రైవర్లకు, ద్విచక్రవాహన దారులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.

అర్హులకు సంక్షేమ పథకాలు జగన్‌దే..!

తిరుపతి సిటీ : అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తెలిపారు. మేయర్ శిరీష, కార్పొరేటర్ మునిరామిరెడ్డితో కలిసి 8వ డివి జన్ సంజయ్ గాంధీకాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి వారు పొందిన ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించారు.

జనరల్ న్యూస్

యువతే భారత దేశ వెన్నుముక



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: యువత భారత దేశ వెన్నుముక అని.. రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆర్కే రోజా సెల్వమణి మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో కూడా లేని విధంగా జనాభాలో 50 శాతం మంది యువతే ఉన్న ఏకైక దేశం భారతదేశమని.. యువత అనుకుంటే చరిత్రలు సృష్టిస్తారని, ప్రభుత్వాలు.కూలిపోతాయని, నిర్భయ చట్టం రావడానికి యువతే కారణమని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడడానికి కూడా యువత ఉద్యమాలే కారణమన్నారు. భవిష్యత్తుపై సరైన నిర్ణయాలు తీసుకునేది డిగ్రీ కళాశాల నుంచి మొదలవుతుందన్నారు. ప్రతిఒక్కరూ కష్టపడి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, మున్సిపల్ ఛైర్మన్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : వడమాలపేట మండల పరిధిలో శ్రీబొమ్మరాజు పురం పంచాయతీలో శుక్రవారం ఆర్.ఎస్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సర్పంచ్ మణిరాజు క్యాన్సర్ పింక్ బస్సును ప్రారంభించారు. రాస్ పొదుపు సంఘాలు, టాటా ట్రస్ట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో.గ్రామ పంచాయతీ ప్రజలకు క్యాన్సర్, షుగర్, బీపీ, దంత, థైరాయిడ్, గొంతు, నోరు, రొమ్ము, గర్భసంచి వ్యాధులకు సుమారు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి, శంకర్, ప్రోగ్రాం మేనేజర్ పి వి హేమంత్ కుమార్, డాక్టర్ భార్గవ్, రెడ్డికుమారి, మెహతాజ్, చైతన్య, శివ, రాస్ ప్రాజెక్టు ఆఫీసర్ కె.రవి, అన్బలగన్, కమల, ఉషారాణి, మునిరత్న , విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి- పుత్తూరు టౌన్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని కమిషనర్ కేఎల్ఎన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తక్కువ మైక్రాన్లు కలిగిన ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలకు విధించిన నిషేధం జనవరి 26 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీల ఉత్పత్తి, దిగుమతులతో పాటు వినియోగం, ముద్రణ, రవాణా, ప్రదర్శనలకు నిషేధించడమైందన్నారు. ఇకనైనా పట్టణంలో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించి పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగానికి ప్రత్యామ్నాయంగా గుడ్డ సంచులు, జూట్ సంచులు వినియోగించాలని, ప్లాస్టిక్ బ్యానర్ల స్థానంలో కాటన్ బ్యానర్లు, కాటన్ ఫ్లెక్సీలకు మాత్రమే ఉపయోగించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానా విధించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వ్యవసాయ కళాశాల విద్యార్థులకు అమెరికా సందర్శన

ప్రజాశక్తి-క్యాంపస్: తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాలకు చెందిన నలుగురు విద్యార్థులకు అమెరికా దేశ పర్యటనకు అవకాశం లభించింది. అమెరికా వెళ్లే అవకాశం దక్కించుకున్న విద్యార్థులను శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఆర్.పి.వాసంతి అభినందించారు. కళాశాలకు చెందిన నాలుగో సంవత్సరం విద్యార్థులు ఆర్.కావ్యశ్రీ, అక్షితారెడ్డి, బి.స్వాతి, ఎం.మురళీకష్ణ కళాశాల తరపున ఎంపికై రెండు నెలల పాటు అమెరికాలోని కెన్సాస్, యూమాస్ విశ్వవిద్యాలయాల్లో పర్యటించి అక్కడి వ్యవసాయ విధానాలు, యాజమాన్య పద్ధతులు, పరిశోధనలు, వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం తదితర అంశాలపై అవగాహన పెంపొందించుకోనున్నారని తెలిపారు. పూర్తి వ్యయం వ్యవసాయ విశ్వవిద్యాలయం భరించనుందని, విద్యార్థులకు ఇదో సదావకాశమని డాక్టర్ ఆర్.పి.వాసంతి అభినందించారు. కార్యక్రమంలో ఐడీపీ బాధ్యులు డాక్టర్ వి.ఎల్.ఎన్.రెడ్డి, డాక్టర్ వాణి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రం పరిశీలన

తిరుపతి సిటీ : రాష్ట్రవ్యాప్తంగా హై కోర్టు విడుదల చేసిన 600 ఉద్యోగాల ఖాళీల నోటిఫికేషన్ కు సంబంధించి న్యాయస్థానాలలో ఖాళీగా ఉన్న వివిధ ఉద్యోగాలకు శుక్రవారం జరిగిన పరీక్షా కేంద్రాన్ని జూపార్కు రోడ్డు లోని అయాన్ డిజిటల్ జోన్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ. భీమారావు పరిశీలించారు. తిరుపతి జిల్లా పరిధిలో సెక్షన్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్, టైపిస్ట్, కాపీస్ట్, డ్రైవర్, ఆఫీస్ సబార్డినేటర్, అసిస్టెంట్ ఓవర్సీస్ వంటి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న1168 అభ్యర్థులకు మూడు విడతలలో కంప్యూటర్ అథారిటీ పరీక్షలు నిర్వహించారు. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 12.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, మూడో సెషన్ సాయంత్రం 4 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సెకండ్ అడిషనల్ జడ్జి కోటేశ్వరరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పవన్ కళ్యాణ్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శిరీష్, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ రామచంద్ర నాయుడు, ఎంఆర్ పల్లి ఎస్ఐ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.